




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## గుంటూరు పల్నాడు

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 - పేజీలు 8






# మెగా డీఎస్సీ సూపర్ హిట్

- సీఎం చంద్రబాబు వెల్లడి
- 15,941 మందికి నియామక పత్రాలు అందజేత
- పాల్గొన్న మంత్రి లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు
- అట్టహాసంగా జరిగిన కార్యక్రమం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తు చేశారు. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నానన్నారు. రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీ పెట్టి 1,96,619 ఉద్యోగాలిచ్చామని మిగతా 3వ పేజీలో



# అందరి సహకారంతోనే పాలన

## జడ్పీ చైర్ పర్సన్ హెని క్రిస్టీనా



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్**

పదవీ బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు సహకరిస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు తన కుటుంబ సభ్యులు లాంటివారని వారి సహకారం వలననే పాలన చేస్తున్నానని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ కత్తెర హెని క్రిస్టీనా పేర్కొన్నారు. పదవి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం జిల్లా పరిషత్తు క్యాంపు కార్యాలయంలో ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల కాలంలో అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తు అందరి సహకారంతో పాలన చేస్తున్నానని వెల్లడించారు. కొన్ని సమయాలలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఆత్మస్థైర్యంతో అందరి సహకారంతో అనేక కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి మిగతా 3వ పేజీలో




# 21 మినరల్ వాటర్ ప్లాంట్‌లు సీజ్

## కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు జిల్లా నేటి పత్రిక సూర్య బ్యూరో**

నగరంలో కలుషిత తాగు నీటిని సరఫరా చేయుచున్న 21 మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రజారోగ్యం దృష్ట్యా వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు సీజ్ చేయుట జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం తెలియచేశారు. నగరంలో కొన్ని ప్రాంతాలలో కలుషిత త్రాగు నీరు, ఆహారం వలన డయేరియా కేసులు నమోదౌతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ,నగర కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న 120 మినరల్ వాటర్ ప్లాంట్లు సరఫరా చేయు త్రాగు నీటి శాంపిల్స్ ను మంగళగిరిలోని ఐ.పి.యం పి.హెచ్. ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రీజినల్ మిగతా 3వ పేజీలో

# పెదకాకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా : మాకిరెడ్డి జయరామిరెడ్డి ప్రమాణ స్వీకారం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం పెదకాకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంకి ఇటీవల కూటమి ప్రభుత్వం వారు త్రిమాన్ కమిటీ సభ్యులుగ మాకిరెడ్డి జయరామిరెడ్డి తోట నారయ్య తోట వెంకటరమణ నియమించటం జరిగింది. చైర్మన్ గా మాకిరెడ్డి జయరామిరెడ్డి ని నియమిస్తూ ఆదేశాలు జారీ జారీ చేయడం జరిగింది. పెదకాకాని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆవరణలో చైర్మన్ మాకిరెడ్డి జయరామిరెడ్డి సభ్యులు తోట నారయ్య తోట వెంకటరమణ ప్రమాణ స్వీకారం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ పరపతి సంఘం పరిధిలో ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సొసైటీ రుణాలు, సకాలంలో ఎరువులు అందిస్తామని మా ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు ఈ అవకాశం కల్పించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ శ్రీ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కి, కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు పనితీరు మెరుగుపరుచుకోవాలి



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు తమ పని తీరు మెరుగుపరుచుకొని ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని పెదనందిపాడు తహశీల్దారు హేనప్రియ అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నపర్రు గ్రామ సచివాలయం నకు ఆకస్మికముగా సందర్శించి సచివాలయము నందు గల అనేక రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హేనప్రియ మాట్లాడుతూ ఉద్యోగుల పనితీరు మెరుగు పరచుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము వారు ప్రతిష్ఠాత్మకము గా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము గురించి ప్రజలలో చైతన్యము కలిగించాలని ఆదేశించారు. సచివాలయం ఆవరణ ను కూడా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సూత్రములకు లోబడి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంది ని ఆదేశించారు. ప్రభుత్వం వారు చేపట్టు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయు విధముగా గ్రామ సచివాలయం నందు పోస్టర్లు అంటించవలెనని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట సచివాలయం సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జానపాడులో ఆరోగ్యశాఖ ఇంటింటి సర్వే



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామం లోని జానపాడు-1 సచివాలయ పరిధిలో గురువారం జ్వరాల సర్వే స్పెషల్ క్యాంపు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. గురువారం గ్రామంలోని సుమారు 72 గృహాలను సందర్శించడం జరిగింది. సాధారణ జ్వరాలకు సంబంధించి ముగ్గురిని గుర్తించడం జరిగిందని, వారికి వైద్య సేవలు అందించడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త జె. రమాదేవి, బి. శ్రావణి, పి. శిరీష, డి. శివ పార్వతి, ఆషా ఆరోగ్య కార్యకర్తలు, ఎస్ కే. జానీ మీరా, సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి డి పి వర్క్ నిర్వహించడమైనదని ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు.

# సాగర్ బాబు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

**- పిడుగురాళ్లలో వామపక్ష, ప్రజాసంఘాల నిరసన**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి సాగర బాబు కుటుంబం బలైందని, అతని పోరాటానికి మద్దతుగా, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. గురువారం పిడుగురాళ్ల తహసిల్దారు ఆఫీస్ వద్ద మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వర్ల సాగర్ బాబుకి విద్యుత్ అధికారులు మోసం చేయడాన్ని నిరసిస్తూ గత 13 రోజుల నుండి నకరికల్లు మండలం చేజర్లలో నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నాడని దానికి మద్దతుగా బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, కారంపూడి మండలం పెదకోదమగుండ్ల గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం వెంకటేశ్వర స్వామి రథోత్సవం జరుగుతుంటే 11 కేవీ విద్యుత్ తీగలు అడ్డుగా ఉన్నయని వాటిని తొలగించాలని



ప్రైవేటుగా కరెంటు పనులు చేసుకుని జీవిస్తున్నటువంటి సాగర్ బాబుని బలవంతంగా స్థంభంపై ఎక్కించి కరెంటు కనెక్షన్ ఆపకుండా ఉండడంతో షాక్ కొట్టి స్తంభం పై నుండి కిందపడి కాళ్ళు చేతులు కోల్పోయి వికలాంగుడిగా మారాడు అని అన్నారు. ఈ స్థితికి కారణమైన విద్యుత్ శాఖ లైన్మెన్ యం. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్మెన్ పరబ్రహ్మాచారి, లైన్ ఇన్స్పెక్టర్, ఏఇలపై చర్యలు తీసుకోవాలని వివిధ రకాల అధికారులకు తెలియజేసి, చివరకు బాధిత కుటుంబం తన అత్తమామల ఊరైన చేజర్లలో దీక్షలు చేస్తున్నారని, విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని దళితుడైన సాగర



బాబుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీను, సిపిఐ మండల కార్యదర్శి బాలయ్య, ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి ఓర్స్ కృష్ణ, అంబేద్కర్ ప్రచార సమితి అధ్యక్షుడు దేగల అబ్రహం, మాల మహానాడు గోదా బాల, కే కుమార్ ఆర్పి ఐ, పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శ్రీనివాసరావు, పిడియం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్వలి, ప్రసాదు, మాల మహానాడు మహిళా నాయకురాలు చిట్టిమల్ల మేరీ, జి కీర్తన, ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి

**తెనాలి, మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తాసిల్దార్ కె వి గోపాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక నందుల పేట అర్బన్ హెల్త్ సెంటర్లో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. తెనాలి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మొవ్వ ఏసుబాబు మందులు పేట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక గైనకాలజిస్ట్ డాక్టర్ జిల్లెల్లముడి నిహారిక పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మధుబాబు దంత వైద్య నిపుణులు డాక్టర్ రాహుల్ మానసిక వైద్యాన్ని



పనులు డాక్టర్ బాలయ్య కంటి వైద్య విభాగం నిపుణులు వినోద్ బాబు తదితరులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే మందులు పంపిణీ చేశారు. తెనాలి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆనందాచార్యులు, బిజెపి సీనియర్ నాయకులు అడపా సంపత్ నాయుడు , అంగన్వాడి సూపర్వైజర్ సౌజన్య శ్రీ, వైద్యాధికారులు పాల్గొని స్వస్తినారి స్వశక్తి పరివార అభయాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ శిబిరాలు ముఖ్యంగా మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళకు క్యాన్సర్,వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు తగు వైద్య సహాయం అందించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ ఈ శిబిరాలు అక్టోబర్ రెండో తేదీ వరకు జరుగుతాయని, ఈ శిబిరాలు ముఖ్యంగా వివిధ రకాల క్యాన్సర్లతో బాధపడే మహిళల యొక్క ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యంగా నిర్వహింపబడుతున్నాయని అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిని డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ వైద్య శిబిరంలో నోటి క్యాన్సర్, గర్భస్థ క్యాన్సర్ వంటి వాటి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ సౌజన్య శ్రీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో లభించే వివిధ పోషక పదార్థాలు మరియు వాటి యొక్కప్రాధాన్యతను గురించి వివరించారు.

కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారిశ్రీకంఠఉమాకాంత్, ఆరోగ్య పర్యవేక్షకురాలు చింతల ప్రసన్నపుష్పలత, దాసరివిజయ కుమారి, క్షయ విభాగ సూపర్వైజర్ రవికుమార్ శానిటరీ సూపర్వైజర్ మైలాఅప్పారావు, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, దాసరిశివ నాగమల్లేశ్వరరావు, తిరువీధుల శివరామప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు మున్నంగిరత్నాకర రావు, సయ్యద్ కరిముల్లా, షేక్ రషీద్, వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఆరోగ్య కార్యకర్తలు,ఆశాకార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషణ అభయాన్ ప్రదర్శన అందర్నీ అలరించింది.

# ఘనంగా దుగ్గిరాలలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో బుధవారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు . చిత్రపటానికి పూలమాల. లువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చుండూరు ఉమా మహేశ్వరరావు ,కే .జోగేం ద్ర ప్రసాద్, ఏ వెంకటరావు , టి. శ్రీధర్, పి రాజారావు ,కే. కృష్ణ ,సిహెచ్ .వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు . దుగ్గిరాల మరియు చింతలపూడి. గ్రామాలలో స్వస్థ నారిస శక్తి పరివారీ అభియాన్ కార్యక్రమం లో నిర్వహించిన ఆరోగ్య శిబిరాలను బిజెపి పార్టీ నాయకులు సందర్శించారు..





# దేవుడు సొమ్మును వైసీపీ దోచుకుంది : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మేజర్ న్యూస్ :**

తిరుమలలో స్వామివారికి భక్తులు సమర్పించిన దక్షిణను వైసిపికి చెందిన కొందరు దొంగలు దోచుకున్నారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తిరుమలలో మహాపాపం పేరుతో ముద్రించిన కరపత్రాలను ఆయన గురువారం తెనాలిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు సొమ్ము కాజేసినందుకే ప్రజలు వైసీపీకి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. 2014 లో పింక్ డిమాండ్ చంద్రబాబు నాయుడు తీసుకెళ్లారని వైసిపి ప్రచారం చేసిందన్నారు. నాడు ప్రభుత్వం ఈ ప్రచారంపై డాలర్ శేషాద్రి, ఎంపీ విజయసాయిరెడ్డిలను ప్రతివాదులుగా చేర్చి కేసు వేయడం జరిగిందన్నారు. దేన్నైనా దోచుకోవచ్చునన్నదే వైసిపి సిద్ధాంతమని విమర్శించారు. పరకామణి ద్వారా వందల కోట్ల రూపాయలు దోచుకున్న పార్టీ వైసిపి అని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల్లోకి వచ్చేందుకు వైసీపీ ప్రయత్నిస్తున్నదన్నారు. పంచ భూతాలను దిచ్చుకోవడంతో పాటు దేవుడిని దోచుకుని కనిపించిన స్థలాన్ని కబ్జా చేసిన ఘనత వైసిపిదేనన్నారు. దోచుకున్న దేవుడి సొమ్మును కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా రాబడుతుందన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.








# స్వచ్ఛతను సామాజిక ఉద్యమంగా భావించాలి

- జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా
- తూర్పు నియోజకవర్గంలో స్వచ్ఛత హీసేవ
- గుంటూరు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా తయారు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్వచ్చతను సామాజిక ఉద్యమంగా ప్రతి ఒక్కరూ భాధ్యతగా పాటించినప్పుడే గుంటూరు జిల్లా, నగరం క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుతాయని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. స్వచ్ఛత హీ సేవ 2025లో భాగంగా గురువారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని రెడ్ ట్యాంక్ కాంప్లెక్స్ లో "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్"లో ఒక గంట శ్రమదానం చేసి పరిసరాలను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, పశ్చిమ నియోజకవర్గంలోని చుట్టగుంట వాకింగ్ ట్రాక్ లో ఎమ్మెల్యే గల్లా మాధవి, పెద్దపలకలూరులో పత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛతను పాటిస్తూ, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధ్యానత ఇవ్వాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత హీ సేవా 2025లో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి రోజు విస్తృతంగా స్వచ్ఛతపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు జరుగుతున్నాయని, గుంటూరు జిల్లాని క్లీన్ అండ్ గ్రీన్ గా అభివృద్ధి చేసుకోవాడానికి, గుంటూరు నగరాన్ని జాతీయ స్థాయిలో నం.1 నగరంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యతగా ఉండప్పుడే క్లీన్ & గ్రీన్ గుంటూరు సాకారమవుతుందన్నారు. ఇప్పటికే నగరంలో పారిశుధ్య విభాగంలో చేపట్టిన సంస్కరణల వలన జాతీయ స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచామని, రానున్న కాలంలో అందరి సమిష్టి కృషితో మొదటి స్థానం దక్కించుకుంటామని పేర్కొన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవలో భాగంగా మాస్ క్లీనింగ్, పచ్చదనం పెంపుకు మొక్కలను విరివిగా నాటుతున్నామన్నారు. ప్రజారోగ్య కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 28న మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో స్వచ్ఛత కోసం నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు, ట్యాక్స్ పేయర్స్ సంపూర్ణంగా సహకరిస్తున్నారని, రానున్న కాలంలో పారిశుధ్యం, పచ్చదనం పెంపులో నగరాన్ని అత్యుత్తమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రదాని మోడీ స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన కార్యక్రమాల వలన సామాన్యులకు కూడా స్వచ్ఛతపై అవగాహన పెరిగిందన్నారు. ప్రజారోగ్యానికి భూతంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నిషేదాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయని, ప్రజలు పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా భాధ్యత తీసుకోవడం ద్వారా భావి తరాలకు మంచి వాతావరణంను అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ (ఇంచార్జి) రామారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజారోగ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా శరన్నవరాత్రి హోత్సవాలు



**వినుకొండ మేజర్ న్యూస్:** శ్రీ పుట్ట బత్తుని ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో వార్షికంగా జరిగే శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఎంతో అత్యంత వైభవంగా కన్నుల పండుగ భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ మహోత్సవాలలో మొదటిరోజు సోమవారం బాల త్రిపుర సుందరి దేవి, రెండవ రోజు మంగళవారం శ్రీ రాజరాజేశ్వరి దేవి, మూడవరోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు సనిశెట్టి వెంకట సుబ్రహ్మణ్య అప్పారావు, కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, మహిళా భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షులు సనిశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం అప్పారావు మాట్లాడుతూ 8వ రోజు దుర్గాష్టమి రోజున సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని తెలిపారు. కుంకుమ పూజ కార్యక్రమంలో పట్టణంలోని మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**వినుకొండ మేజర్ న్యూస్:**బోసు బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల గురువారం ఆలయంలోని మూలవిరాట్ అయిన గర్భగుడిలో ప్రకృతి సిద్ధమైన బత్తాకాయలతో ప్యాకెట్లతో అలంకరించారు. కళ్యాణ మండపంలో ప్రత్యేక అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి కొలువు తీర్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీన వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వివరించారు. ప్రతిరోజు కుంకుమ పూజలు, చండీ హోమాలు, సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ అమర్నాథ్ రెడ్డి నగేష్ బాబు కోశాధికారి పెండ్యాల సురేష్ కొల్లిపర వెంకట నాగేశ్వరరావు, సదావర్తి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ సూపర్‌హిట్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది... మంచి చేయరు.. మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేరని మండిపడ్డారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు.. కానీ, ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేశ్ టీంను అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం... సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని వెల్లడించారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చి... ధరలు తగ్గించారని అన్నారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది... కానీ తెదేపా ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చామని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్- టీచరు మీటింగులు నిర్వహిస్తున్నాం.. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని అన్నారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా... ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. నారా లోకేశ్.. నో బ్యాగ్ డే విధానం తెచ్చారని ఇది వినూత్నంగా ఉందన్నారు. ఈసారి స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలని సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలని అభిప్రాయపడ్డారు. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేశ్ ఛాలెంజ్‌గా తీసుకున్నారన్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధి లో దూసుకెళ్తుందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే పాలన

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి ఉద్యోగులు తమ వంతు సహకారాన్ని అందించారని తెలిపారు. మూడు జిల్లాలలో అన్ని ప్రాంతాల ను సమానంగా చూస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పరిపాలన అధికారి రాజా రత్నబాబు, అకౌంట్ ఆఫీసర్ సామ్యూల్ పాల్, రామకోటయ్య, తన్నీరు శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్ రావు, జిల్లా పరిషత్ అసోసియేషన్ ఉమెన్ వింగ్ రిప్రజెంటీటివ్ తోట ఉషాదేవి, అరుణ తదితరులు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నిధులు కొరత ఉన్న విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ను అందించి వారి భవిష్యత్తుకు మార్గదర్శకురాలయ్యారని పేర్కొన్నారు. అలుపెరగని పాలన చేస్తూ అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. చైర్ పర్సన్ గానే కాకుండా వ్యక్తిగతంగా అందరి అభిమానాన్ని చొరగున్నారని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది అధికారులు చైర్పర్సన్‌ను పలువురు బొకేలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## 21 మినరల్ వాటర్ ప్లాంట్‌లు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

పి.హెచ్ లాబరేటరీ నందు పరీక్షించగా అందులో 21 ప్లాంట్ల నుండి విక్రయించే నీటిలో హానికారిక బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందన్నారు. సదరు ల్యాబ్ ల రిపోర్టను నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపారని, ప్రభుత్వం తక్షణమే ప్రజారోగ్యానికి భంగం కలిగించే హానికారిక బ్యాక్టీరియాలను కలిగియున్న నీటిని విక్రయిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు నగరంలో ఐ.పి.డి కాలనీలోని పెరల్స్ ఎంటర్ ప్రైజెస్, నల్లచేరువులోని నీల్ డ్రాప్, శ్రీనివసరావుతోట 60 అడుగుల రోడ్డు లోని మై ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, చరణ్ వాటర్ ప్లాంట్, రెడ్ల బజార్ లోని కే.పి రావు ప్లాంట్, అంబేద్కర్ నగర్ లోని జే.యస్. వాటర్ ప్లాంట్, పాత గుంటూర్ బాలాజీ నగర్ లోని ఏకా వారి వీధి వాటర్ ప్లాంట్, మల్లిఖార్జున పేట లోని గురుశ్రీ మినరల్ వాటర్ ప్లాంట్, ఏ.టి అగ్రహారం లోని బాషా కూల్ డ్రింక్, శివనగారాజు కాలనీలోని వాసవి వాటర్ ప్లాంట్, నెహ్రు నగర్ లోని ఆర్.కే వాటర్ ప్లాంట్, నగరాలలోని స్వాతి అండ్ ఫుడ్ వాటర్ ప్లాంట్, స్తంబాలగరువులోని ఎలైన్ ఫ్రెష్ వాటర్, మద్దిరాల కాలనీలోని పరమేష్ హోల్ సేల్, సంపత్ నగర్ లోని నరేష్ షాప్, కొబాల్డ్ పేట లోని ఉమర్ బాషా ఫ్లేవర్డ్ వాటర్, పలకరూరులోని యన్.టి.ఆర్ సుజల ప్లాంట్, హిమని నగర్ లోని సరస్వతి కృష్ణ స్టోర్, బుడంపాడులోని స్టైన్ లెస్ స్టీల్ స్టోరేజ్ ట్యాంక్, ఏటుకూరు లోని మేఘన షాప్, లాల్పురం రోడ్డులోని 76వ సచివాలయం దగ్గరలోని ప్లాంట్లను నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు సీజ్ చేశారన్నారు.

## జాతీయ స్థాయిలో కళ్లం కళాశాలకు.. ఉపాధి కల్పన అధికారికి అవార్డు ప్రదానం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**
గుంటూరు శివారు చౌడవరం కళ్లం హరనాధ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు జాతీయ స్థాయిలో అత్యధిక ఇంటర్న్షిప్ లను ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తి చేసిన సందర్భంగా ఏ.ఐ.సి.టి వారి గుర్తింపు పొందిన ఎడ్యూస్కిల్స్ కంపెనీ వారు బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇంజనీరింగ్ కళాశాల-2025 అవార్డు ను ప్రదానం చేశారు అని కళాశాల చైర్మన్ కళ్లం మోహన్ రెడ్డి తెలిపారు. 2024-2025 వ విద్యా సంవత్సరం లో 3వ సజాతీయ స్థాయిలో కళ్లం కళాశాలకు.. ఉపాధి కల్పన అధికారికి అవార్డు ప్రదానం మరియు 4వ సం. విద్యార్థులు వివిధ సాంకేతిక కోర్సులు అయిన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, జెడ్ స్కేలఆర్ మొదలైన అంశాలలో ఇంటర్న్షిప్ కోర్సులను 1500 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తి చేశారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఇంటర్న్షిప్ కోర్సులను కళాశాల స్థాయిలో సమన్వయ కర్త గా వ్యవహరించిన డాక్టర్ పి యల్ మాధవ రావు , డీన్- శిక్షణ మరియు ఉపాధి కల్పన విభాగం అధిపతికి జాతీయ స్థాయిలో ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎక్సలెన్సీ అవార్డు ను ప్రదానం చేసారు అని కళాశాల డైరెక్టర్ డా యం. ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉపాధి కల్పన అధికారికి అభినందనలు తెలిపారు.

## పిడుగురాళ్లలో మొక్కలు నాటిన కూటమి నాయకులు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, గురజాల శాసన సభ్యులు యరతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చెరువు కట్ట బజారు పరిసరాలను శుభ్రం చేసి, వాకింగ్ ట్రాక్ నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమములో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శీను, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ ఆలీ, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, గురజాల నియోజకవర్గం అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ వున్నం ఆంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,13,14వార్డు ఇంచార్జి సుతారు మల్లేశ్వరరావు,13వ వార్డు బూత్ ఇంచార్జి నడికుడి వెంకటేశ్వరావు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు,12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ, 20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్, 23వ వార్డు ఇంచార్జి బత్తుల చిన్న వెంకటేశ్వర్లు, 27వ వార్డు ఇంచార్జి కుంచెపు గంగ రాజు 9వ వార్డు ఇంచార్జి లెక్కల వెంకటేశ్వర్లు, 2వ వార్డు ఇంచార్జి లెక్కల విష్ణు, వివిధ సచివాలయం సిబ్బంది, మెప్మా, ఆర్పీలు, డ్వాక్రా సంఘాలు,మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్

**- తెలంగాణ - ఏపీ మధ్య సులభ మార్గం**

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :**
తెలంగాణ నుంచి శ్రీశైలం మీదుగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే మార్గం ఇక సులభతరం కానుంది. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో రూ. 7,700 కోట్ల వ్యయంతో 54 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ కారిడార్ పూర్తయితే శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రయాణం సౌకర్యవంతం కావడంతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య, వ్యాపార లావాదేవీలు మరింత వేగవంతం కానున్నాయి.

**ప్రాజెక్టు వివరాలు :**
రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఆరు రకాల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను సమర్పించగా, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణమే ఉత్తమమని కేంద్రం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ కారిడార్ మన్ననూరు చెక్‌పోస్టు సమీపంలోని బ్రాహ్మణపల్లి నుంచి ప్రారంభమై, ఈగలపెంట వద్ద ముగుస్తుంది. మొత్తం 54 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారిలో మన్ననూరు, వట్టర్‌పల్లి వద్ద రెండు బైపాస్‌లు, ఒక టోల్‌ప్లాజా, రెస్ట్ ఏరియాలు, ఘాట్ రోడ్డు వద్ద ప్రత్యేక నిర్మాణాలు ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో చేపట్టనున్నారు.

**రాష్ట్రం సగం వాటా భరించేందుకు సిద్ధం :**
ఈ ప్రాజెక్టు ఆర్థికంగా పూర్తి లాభదాయకం కాకపోవచ్చని ఈ నెల 9న ఢిల్లీలో జరిగిన సమావేశంలో కేంద్రం అభిప్రాయపడినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని సామాజిక, ఆర్థిక అవసరంగా భావిస్తోంది. రూ. 7,700 కోట్ల అంచనా వ్యయంలో 50 శాతం వాటాను రాష్ట్రం భరించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇందులో రూ. 2,541 కోట్లు (33 శాతం) నేరుగా నగదు రూపంలో ఇవ్వనుండగా, మిగిలిన 17 శాతం వాటాకు సంబంధించి నిర్మాణ సామగ్రి, ఇతర ఖర్చులపై పన్నులను రద్దు చేస్తామని రాష్ట్రం పేర్కొంది. ఈ అంశంపై త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్నతస్థాయి సమావేశం జరగనుంది.



**ప్రయాణ సౌలభ్యం, ఆర్థిక ప్రయోజనాలు :**
ఈ కారిడార్ పూర్తయితే హైదరాబాద్ నుంచి శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రయాణ సమయం, దూరం గణనీయంగా తగ్గనున్నాయి. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి చేరుకోవడం సులభతరం కానుంది. అంతేకాక, రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు మరింత పెరిగే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రం ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపితే, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ఖరారై, 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ కారిడార్ పూర్తయితే, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రహదారి ఇబ్బందులు తొలగడమే కాక, రెండు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ బలోపేతం కానుంది. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య రవాణా, వాణిజ్య సంబంధాలకు కొత్త ఊపిరి పోసే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరించేందుకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్రం ఆమోదం కోసం అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, శ్రీశైలం యాత్ర మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, రెండు రాష్ట్రాల ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరనున్నాయి.

## శరన్నవరాత్రుల్లో శ్రీ కాత్యాయనీ దేవిగా రేణుక మహిషాసుర మర్ధిని అమ్మవారి దర్శనం



**మాచవరం, మేజర్ న్యూస్ :**
దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం నాల్గవ రోజున చెన్నాయపాలెం లో రేణుక మహిషాసుర మర్ధిని అమ్మవారి ని కాత్యాయనీ దేవి అలంకరించారు ఈ అమ్మవారు మహిషాసురుని సంహరించిన దేవతగా బృహస్పతి గ్రహం ఈ అమ్మవారి పాలనలో ఉంటుంది అందుకు కాత్యాయనీ అమ్మవారిని పూజించడం వలన వివాహం లో అడ్డంకులు తొలగి వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుందని భక్తుల నమ్మకం తేనె అంటే అమ్మవారికి చాలా ఇష్టం అమ్మవారిని పూజించడం వల్ల భక్తులకు మోక్షం లభిస్తుందని నమ్మకం. అమ్మవారిని ఎరుపు రంగు దుస్తువులతో అలంకరిస్తారు అమ్మవారికి ఇష్టమైన నైవేద్యంగా అన్నం ముద్దపప్పు, రవ్వ కేసరి, తేనె నైవేద్యాలుగా సమర్పిస్తారు. మందార, తామర పువ్వులతో పూజిస్తారు అన్ని ఆలయ అర్చక స్వామి జానపాటి సీతారామశర్మ తెలిపారు కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## చెత్తరహిత గ్రామాలే లక్ష్యం


**- ఘన వర్గాల నిర్వహణపై శిక్షణ**




**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**
గృహాల వద్ద తడి పొడి చెత్తను వేరుచేసి ఘన వ్యర్థాలను నిర్వహించడం ద్వారా చెత్తరహిత గ్రామాలే లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాస రావు అన్నారు. కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సీ ఆర్ పీ) లకు శిక్షణ కార్యక్రమం - ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన శిక్షణ కార్యక్రమం మండలంలోని నందిగామ సుప్రీం ఎల్ టీ సీ నందు గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరావతి, అచ్చంపేట, బొల్లాపల్లి మరియు దాచేపల్లి మండలాల నుండి నూతనం గా ఎంపిక చేయబడిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సీ ఆర్ పీ)ల కు ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. సీ ఆర్ పీ లు ప్రతి రోజు గ్రామాల్లో హరిత రాయబారుల తో చెత్త సేకరణ సమయం లో ఇళ్ల వెంట తిరిగి తడి, పొడి చెత్త లను వేరు చేయడం పై గృహస్థులకు అవగాహన కల్పిస్తారని ఎంపిడిఓ ప్రకటించారు. ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం, గృహస్థాయిలో తడి-పొడి చెత్త వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి సీ ఆర్ పీ కు కేటాయించిన 1000 కుటుంబాల్లో 100% అవగాహన కల్పించడం, వ్యర్థాలను విడదీయు అలవాటు అన్ని కుటుంబాల్లో పెంపొందించడం, చెత్త రహిత గ్రామాల సాధన, బిన్ - బ్యాగ్ విధానం పై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్మా స్క్ గ్లౌజెస్ ఉపయోగించు విధానంపై సి ఆర్ పీ లకు అవగాహన కల్పించారు. పల్నాడు జిల్లాలోని మిగిలిన 24 మండలాలకు చెందిన సి ఆర్ పీ లకు 2025 అక్టోబర్ 1 వరకు ప్రతి రోజూ ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని, ఆయా మండలాల ఎంపిడిఓ లు, డిప్యూటీ ఎంపిడిఓ లు తప్పనిసరిగా సి ఆర్ పీ లను శిక్షణ కార్యక్రమం కు పంపాలని ఎంపిడిఓ టీ శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ,డీ ఆర్ పీ నరసింహ నాయక్, డిప్యూటీ ఎంపీడీవో షేక్ అజీజుర్ రెహమాన్, గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, చిలువూరి కృష్ణ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందించడం సంతోషకరం

**- మన్నవ మోహన కృష్ణ వెల్లడి**




**గుంటూరు, మేజర్ న్యూస్ :**
అమరావతి సచివాలయం ప్రాంగణంలో గురువారం జరిగిన మెగా డీఎస్సీ - 2025లో నూతనంగా నియమితులైన 16,347 మంది అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఇద్దరు చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చింది. పండుగ వాతావరణంలో డీఎస్సీ విజేతలకు వారి కుటుంబసభ్యుల మధ్య నియామక పత్రాలు అంద జేయటం ఎంపికైన అభ్యర్థులకు చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహనకృష్ణ అన్నారు.



## శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అధికారులు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**
స్వచ్ఛత హిసేవ వక్షోత్సవ సందర్భంగా గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పాతలా కుల వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు నాయకులు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో డిఎల్పిఓ స్వరూప రాణి ,డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ ,పంచాయతీ కార్యదర్శి కె . వివేకానంద, ఏఎంసీ చైర్మన్. ఉన్న ఝాన్సీ రాణి, గద్దే వాసు ,,కే. జోగేంద్ర ప్రసాద్, పి రవి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టలమ్మ తల్లికి జేజేలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**
గుంటూరు మండలం చ ం లోని శ్రీ పుట్టలమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనం గా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు దెందుకూరి రాంబాబు శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, పంచ హారతులు తదితర కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

# ఆర్.వి.ఆర్ & జె.సి.లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మరియు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (AICTE) సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 పోటీలకు ప్రాథమికంగా కళాశాల నుండి 45 టీములను సిద్ధం చేసినట్లు కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్‌కె. మద్దినేని తెలుపుతూ, విద్యార్థులను స్టార్ట్-అప్, ఇన్నోవేషన్ ఇండియా లక్ష్య సాధనలో భాగస్వాములు చేయడానికి నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల RVRJCCE-STP ఫౌండేషన్ (iTBI) ఆధ్వర్యంలో నిర్వహించిన "స్మార్ట్ ఐడియా కాంటెస్ట్" లో విద్యార్థులు వ్యవసాయ /ఫుడ్ టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి, రోబోటిక్స్, డ్రోన్లు, స్మార్ట్ ఆటోమేషన్, స్మార్ట్ ఎడ్యుకేషన్, హరిత సాంకేతికత, ఫిన్‌టెక్, స్మార్ట్ వాహనాలు, రవాణా & లాజిస్టిక్స్, పునరుత్పాదక / సస్టైనబుల్ ఎనర్జీ, అంతరిక్ష సాంకేతికత తదితర విభాగాలలో తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. మొత్తం 174 ఐడియాలు అందగా, వాటిలో ప్రతిభ కనబరిచిన జట్లకు ప్రోత్సాహక నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. తమ కళాశాల విద్యార్థులకు విద్యతో పాటూ వారిలోని ఆలోచనా శక్తి, ఆవిష్కరణలు, స్టార్ట్-అప్ దిశగా ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తూ శిక్షణను అందించడం ద్వారానే జాతీయ స్థాయిలో జరిగే పోటీల ద్వారా గుర్తింపు సాధిస్తున్నారని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, డా.ఎం.వి.పి.సి. రావు , డా.ఆర్.హఫీజ్ బాషా, డా. కె. కర్తీక పవన్,డా.శోభా, డా. ఎస్. రాధికా, జ్యూరీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు రోజులో గంట కేటాయించండి

- పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోండి
- దేశానికి అదే మనమిచ్చే కానుక
- కలెక్టర్, కమిషనర్ తో కలిసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్
- రోడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మనందరం కలిసి రోజుకు ఒక గంట సమయాన్ని సమాజం కోసం, స్వచ్ఛత కోసం కేటాయించాలని, ఇదే దేశానికి మనమిచ్చే కానుక అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ హి సేవలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు గుంటూరులో ఏక్ దిన్ ఏక్ గంట ఏక సాత్ ధీమ్ తో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, మునిసిపల్ కమిషన్ పులి శ్రీనివాసులు, ఇతర అధికారులు, వందల సంఖ్యలో ప్రజలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. తొలుత వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని చెప్పారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత, సమాజ సేవ వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామని వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దీనికి ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. మనం రోడ్డుపై ఎలాంటి చెత్తాచెదారాలు వేయకూడదని, దీనికి ఒక నినాదంగా తీసుకోవాలని సూచించారు. దేశం కోసం ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించాలని, సమాజ సేవకు రోజులో ఒక గంట వెచ్చించాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంత్రి నారా లోకేష్ చొరవతో మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. టిప్పర్లబజార్‌కు చెందిన దాసరి షారన్ కుమార్‌కు రూ. 4. 27 లక్షలు, బాప్టిస్ట్‌పేటకు చెందిన ముప్పన సతీష్‌కు రూ. 54,171 లు, మార్కెండేయకాలనీకి చెందిన పఠాన్ షాహినాకు రూ. 28 వేలు, టిప్పర్లబజార్‌కు చెందిన రాయపూడి వెంకటేశ్వరరావుకు రూ. 51,980 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం సంరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. పేదలకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాయపాటి విజయకుమార్, పందెటి తిరుపతయ్య, నక్కా బాలకోటి, పందెటి మణికంత, చింతకింది వెంకటేశ్వరరావు, షేక్ అన్వర్, పఠాన్, సింహాద్రి రామరావు, గజ్జల రమణ తదితరులు పాల్గొన్నారు.


**పెనుమాకలో...**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు స్వయంగా భాదితుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. పెనుమాక కి చెందిన మజీద్ బీ కి రూ. 58 వేలు, వేము మరియకృప కి రూ. 25,350 ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, కోట స్వర్ణలత, కొల్లి నాగార్జున, షేక్ మీరావలి, కోట పృద్వి, షేక్ ఖాదర్, తూకాల రాజేష్, రావూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లిలో...**

తాడేపల్లి మండలం ఉండవల్లి లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును గురువారం టీడీపీ నాయకులు స్వయంగా భాదితురాలి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. ఉండవల్లి కి చెందిన మసిపోగు భాగ్యరాణి కి రూ. 62,988 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర, గాదె బసివిరెడ్డి,లాం నరేష్,భార్గవ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాత్యాయని దేవి అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా ఉత్సవాలలో భాగముగా గురువారం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ కాత్యాయని దేవి అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనములు, పంచగవ్య ప్రాశన, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు, సాయంత్రం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షిణ, తీర్థప్రసాదములు వినియోగము జరిగినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. యాగశాల నందు భక్తులు రుద్ర, చండీ హెూమములు జరిపించుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు అన్నప్రసాదము స్వీకరించినారు. సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా బుధవారము సాయంత్రం గం. 5. 30 నుండి కె. రాజేంద్ర, గుంటూరు వారిచే సంగీతకచేరి, సంకల్ప నాట్య కళాక్షేత్రం, హైదరాబాదు వారిచే కూచిపూడి నృత్యం, శ్రీ గోరంట్ల సింగరకొండయ్య, మద్దిరాల వారిచే రుద్రవీరభద్ర విజయం (రక్షయజ్ఞం) పూర్తి నాటకం భక్తులను రంజింపజేసినవి. ఉత్సవాల 4వ రోజు గురువారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ కాత్యాయనిదేవిగా భక్తులను అనుగ్రహిస్తారని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

# హౌసింగ్ కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం గుదిబండివారిపాలెం హౌసింగ్ కాలనీ లో అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంపీడీవోతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లస్థలం ఇంటి నిర్మాణానికి సహాయం చేసిందని సంతోషపడాలో వసతులు లేక అవస్థలు పడుతూ విచార పడాలో అయోమయంలో ఉన్నామని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో బురదతో నడక నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం దోమల మందు చల్లే నాథుడు కూడా లేరని తెలిపారు. తాచుపాములు వంటి విష పురుగులతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటు కాలం గడుపుతున్నామని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్లలో బయట నుంచి వచ్చిన యువకులు అసాంఘిక కార్య కలాపాల వలన ఆరు గంటల దాటితే మహిళలు, బాలికలు బయటికి రాలేకపోతున్నారు. రోడ్లకు తాత్కాలికంగా గ్రావెల్ తోలించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలత దర్గా రెహనా పద్మ యశోద షేక్ బాషా ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీలో శ్రమదాన కార్యక్రమం



**తెనాలి, మేజర్ న్యూస్ :** టిడ్కో గృహ సముదాయంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట శ్రమదానం కార్యక్రమం గురువారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మొవ్వ ఏసుబాబు శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్‌సిబ్బంది, సచివాలయ సిబ్బంది, టిడ్కో గృహ సముదాయ లబ్ధిదారులతో కలిసి వారు రోడ్లను ఊడ్చి, రోడ్లు వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం భాగంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా టిడ్కో గృహ సముదాయంలో ప్రత్యేక పారిశుద్ధ పనులు నిర్వహించుటతో పాటు శ్రమదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అందరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని ఆమె కోరారు. అనంతరం స్వచ్ఛత ఈ సేవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు గుమ్మడి ప్రసాద్, టీవీఎస్ ప్రసాద్ ఎ. అనుపమ, సచివాలయ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది నగర దీపికలు, పాల్గొన్నారు.

## సెలవుల శిక్షణా శిబిరాన్ని సద్వినియోగపరచుకోండి




**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** దసరా సెలవుల శిక్షణా శిబిరాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగపరచుకోవాలని ఎస్.టి.యు.జిల్లా నాయకులు గేరా మోహనరావు అన్నారు. గురువారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో దసరా సెలవులను పురస్కరించుకుని గురువారం నుండి పిల్లలకు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసిన శిబిరంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ పిల్లలు ఈ శిబిరంలో ఆటలు, పాటలు, లెక్కలు, ఇంగ్లీషు, సైన్స్, జనరల్ నాలెడ్జి లాంటివి నేర్చుకోవాలని వారికి సూచించారు. క్రమశిక్షణ అలవరసుకోవడం ద్వారా ఉత్తమ బాలురుగా ఎదగాలని అన్నారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని , ప్రతి సందర్భంలోనూ వచ్చిన అవకాశాన్ని సద్ వినియోగ పరచుకుని జీవితంలో ఎదగాలని అన్నారు. నైతిక విలువలు పెంచుకున్నప్పుడే అది సాధ్యపడుతుందని అన్నారు. పెద్దలు, గురువులు,తల్లిదండ్రులు పట్ల గౌరవంగా మెలగాలని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ తెలియని విషయాలు ఆసక్తి గా తెలుసుకోవడం నేర్చుకున్నప్పుడే పరిపూర్ణ మానవుడుగా ఎదగడం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి దాన్ని పరిశీలించడం చేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజులు వర్షాలు

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** వాతావరణ శాఖ వారి ఆదేశముల మేరకు అల్పపీడన ప్రభావము వలన రానున్న మూడు రోజులపాటు వర్షాలు పడుతున్నాయి. ఈనెల 25, 26 & 27 వ తేదీలలో భారి వర్షములు పడే అవకాశము ఉన్నదని తెలియజేసినందున రాగల మూడు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతంలో వర్షపు నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ పిల్లలను నీటి ప్రవాహముల వద్దకు వెళ్ళనివ్వకుండా, మత్స్యకారులను చేపల వేటకు వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా, పశువులను కుడా నీటి ప్రవాహముల వద్దకు వెళ్ళనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవలసినదిగాను , ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, గుంటూరు కంట్రోల్ రూమ్ నెం. 0863-2234014 కి సమాచారము ఇవ్వవలసినదిగా ప్రజలను కోరడమైనది. మండల అధికారులను, డివిజినల్ అధికారులను వారి స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయవలసినదిగాను ఎప్పటి కప్పుడు పరిస్థితిని పర్యవేక్షించి తగు సమాచారమును జిల్లా అధికారులకు తెలియజేయవలసిందిగా ఆదేశించటమైనది.

## ఎన్ ఎస్పీ కాలువ గండి పూడిపించిన సర్పంచి



**ఈపూరు మేజర్ న్యూస్ :** అంగలూరు గ్రామం వనికుంట గ్రామానికి మధ్యలో ఉన్నటువంటి ఎన్ ఎస్పి పంట కాలువకు గండి పడిందని తెలుసుకున్న వెంటనే స్పందించి ప్రోక్లైన్ పిలిపించి గండిని పూడ్పించిన నీటి సంఘం అధ్యక్షులు సీతయ్య వినుకొండ నియోజక వర్గం తెలుగు యువత అధ్యక్షులు నర్రా కిషోర్ వనికుంట గ్రామ సర్పంచ్ బచ్చనబోయిన వెంకట సుబ్బయ్య సమయానికి స్పందించినటువంటి వీరికి రైతులు కృతజ్ఞతలు తెలియపరిచారు.

## శ్రీ భద్రకాళి అవతారంలో దర్శనమైన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు గురువారం శ్రీ భద్రకాళి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయం పూజారు లు శ్రీ భద్రకాళీ దేవిగా అలంకరణ చేయడంతో భక్తులకి దర్శనం ఇచ్చారు .భక్తులు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# టీజేపీఎస్‌లో శ్యాప్ పై అవగాహన సదస్సు





**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక టి.జె.పి.ఎస్. కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం అధ్వర్యం లో ఎం.బి.ఎ. మరియు బి.బి.ఎ. విద్యార్థులకు, ప్రపంచంలోని ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సాధనం అయిన 'శ్యాప్' గురించి అవగాహన సదస్సు గురువారం జరిగింది. జెన్‌పాక్ట్ అనే బహుళజాతి సంస్థలో శ్యాప్ ఫైనాన్స్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న యు. శశిధర్ ఈ కార్యక్రమానికీ అతిధి ఉపన్యాసకుడుగా వ్యవహరించారు. ఈ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ... వివిధ వ్యాపార సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలను సులువుగా, వేగంగా మరియు సమర్థవతంగా నిర్వహించడంలో శ్యాప్ అని పిలవబడే ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సాధనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రస్తుతం భారీ నుండి మధ్య స్థాయి మరియు చిన్న పరిశ్రమలవరకు అనేక వ్యాపార సంస్థలు శ్యాప్ ను వాడుతున్నాయనీ, రాబోయే రోజుల్లో ఇంకా అనేక పరిశ్రమలు శ్యాప్ ను వాడే అవకాశం ఉన్నానందున, శ్యాప్ కన్సల్టెన్సీ రంగంలో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని శశిధర్ తెలియజేశారు. ఎం.బి.ఎ. మరియు బి.బి.ఎ. విద్యార్థులకుండే కమ్యూనికేషన్ మరియు మార్కెటింగ్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై వారికి ఉండే పట్టు శ్యాప్ కన్సల్టెంట్ గా స్థిరపడటానికి వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. శ్యాప్ కోర్స్ ను విద్యార్థులు ఎప్పుడో చదువు అయిపోయిన తర్వాత కాకుండా కాలేజ్ లో ఉండగానే సాయంత్రాల వేళ నేర్చుకొనుట వలన సమయం ఆదా అయ్యి మంచి ఉద్యోగం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. అనితా దేవి, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ ఉప్పు. రవి కుమార్, అధ్యాపకురాలు డా. నిర్మలా రాణి, విజయలక్ష్మి, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా ఓజీ విజయోత్సవ వేడుకలు : ఆళ్ల హరి



**గుంటూరు మేజర్ న్యూస్ :**
పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టిస్తుందని, పవన్ కళ్యాణ్ సినీ జీవితంలోనే ఓజీ అతిపెద్ద విజయంగా నిలిచిందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గురువారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఓజీ చిత్రం ఘన విజయం సాధించిన నేపథ్యంలో శ్రీనివాసరావుతోటలోని జనసేన పార్టీ కార్యాలయంలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ... తాను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ని మంచి కోసం ఉపయోగించే గ్యాంగ్ స్టర్ పాత్రలో పవన్ కళ్యాణ్ నట విశ్వరూపం అభిమానుల్ని ముగ్ధుల్ని చేస్తుందన్నారు. దర్శకుడు సుజిత్ పవన్ కళ్యాణ్ ని తెరపై చూపించిన విధానం ప్రేక్షకులను , ప్రత్యేకించి పవన్ కళ్యాణ్ అభిమానుల్ని కట్టిపడేస్తుందన్నారు. సంగీత దర్శకుడు ధమన్ ప్రాణం పెట్టి అందించిన సంగీతం అభిమానుల్ని మరో ప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు. సినిమాలో నటించిన ప్రతీ ఒక్కరూ తమలోని నటనను పతాక స్థాయికి తీసుకెళ్లారని, తెలుగు సినీ పరిశ్రంలో ఓజీ చిత్రం ఒక మైలు రాయిగా నిలుస్తుందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో వీరమహిళ రామిశెట్టి ధరణి, డివిజన్ టీడీపి అధ్యక్షులు చింతకాయల వెంకట సాయి , జనసేన నేతలు కొత్తకోట ప్రసాద్, వడ్డే సుబ్బారావు, స్టూడియో బాలాజీ, బద్రి, జక్కా రాఘవులు, నందూరి స్వామి, ఇల్లా శేషు, బోడల అశోక్, వెంకట్, ఇళ్ళా చిరంజీవి, శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలి

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి 30 సంవత్సరాల ఉద్యమం జరిగింది.
ఫలితంగా భారత సుప్రీం కోర్టు తీర్పు అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సామాజిక న్యాయం ద్వారానే ఎస్సీ లలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ బిల్ కూ ఆమోదం తెలిపేలా కృషి చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెదనందిపాడు ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షులు వరగాని కైసరు గురువారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కైసరు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలనే భారత రాజ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబెడ్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా ఎస్సీ వర్గీకరణ బిల్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ మరియు శాసనమండలి ఉభయ సభల్లో ఆమోదం తెలిపిని గౌరవ శాసన సభ మరియు శాసన మండలి గౌరవ సభ్యులకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి తరుపున సామాజిక ఉద్యమ నమస్కారాలు, వాటిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వపెద్దలకు విజ్ఞప్తి చేశారు.

## మాచర్లలో 'ఏక్ దిన్ - ఏక్ గంట సత్' శుభ్రత కార్యక్రమం







**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా 'ఏక్ దిన్ – ఏక్ గంట సత్' పేరుతో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిసర ప్రాం తాలను మున్సిపల్ అధికా రులు, సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు కలిసి శుభ్రపరి చారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ మదర్ సాహె బ్, మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డిప్యూటీ సివిల్ సర్జన్ కేపీ చారితో పాటు మున్సిపల్ సిబ్బంది, రోటరీ క్లబ్ మాచర్ల సభ్యులు పాల్గొన్నారు.

చెత్త, ముళ్ళపొదలను తొలగించి పరిసరాలను శుభ్రపరచడంతో పాటు పర్యావరణ హితం కోసం మొక్కలు నాటారు. స్వచ్ఛత పట్ల ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని నాయకులు ప్రజలను కోరారు.

## గాయత్రి దేవి గా అమ్మవారు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) లో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని గాయత్రి దేవి గా అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం పెదనందిపాడు భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానం లో అమ్మవారిని అర్చకులు బట్టుస్వామి పట్టాభి, రమణలు అమ్మవారిని కాత్యాయనీ దేవి అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బాలుడికి అండగా నిలచిన రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
విద్యుత్ షాక్ వల్ల గాయపడ్డ బాలుడికి రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం అండగా నిలిచింది. పట్టణంలోని సుందరయ్య నగర్ కు చెందిన తొమ్మిదేళ్ల బ్లెస్సింగ్ పాల్ ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో 12 కె వి విద్యుత్ తీగతెగి మీద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలు డికి వైద్య సేవల నిమిత్తం విరాళాల సేకరణకు రోటరీ క్లబ్ వైకుంఠపురం పిలుపునిచ్చింది. ఈ మేరకు సేకరించిన రూ. 20 వేలు గురువారం బాలుడి కుటుంబ సభ్యులకు అందించినట్లు క్లబ్ అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ లు తెలిపారు. సహకరించిన సభ్యులకు వారు అభినందనలు తెలిపారు. బాలుడికి సహాయం అందించేందుకు దాతలు 9949662973 నెంబర్ కు ఫోన్ పే ద్వారా పంపవచ్చునని వారు తెలిపారు. సహృదయంతో స్పందించి ఆదుకునేందుకు సహాయం అందించిన రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం కు బాలుడి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పందిటివారిపాలెం లో స్వస్థనారీ స్వశక్తి వైద్యశిబిరం




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం గ్రామము లో గురువారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఎన్ ఎస్ ఏపీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 105 మంది రోగుల ను పరీక్షించారు. వారిలో ముగ్గురు గర్భిణీలు, ఇరువురు సాధా రణ జ్వరాలు కలవారు కాగా, మరో 100 మంది సాధారణ రోగులకు పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమా దేవి మహిళలకు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి ముఖ ద్వార కాన్సర్, పోషక ఆహారం గురించి, ఆరోగ్య సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్ వైజర్ భూషణం సైదమ్మ, స్వీటీ, శ్రీలక్ష్మి, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్త ఎస్ సి జానీ మీరా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెదకూరపాడు ఎండివోగా సాయిలీల

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు ఎంపీడీవోగా కే సాయిలీల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె తాడికొండ ఈఓపిఆర్డిగా ఇప్పటివరకు పని చేశారు. ఎంపీడీవోగా ప్రమోషన్ తీసుకొని బదిలీపై పెదకూరపాడులో చేరారు. ఇప్పటి వరకు ఇన్చార్జి ఎంపీడీవోగా వ్యవహరించిన సోమయాజులు, ఈవోపి ఆర్ డి శరత్ బాబు, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది ఆమెకు దృశ్యాలువా తో సన్మానించి స్వాగతం పలికారు.



# చలమయ్య మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల మండలం, బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో టీటీడీ జేఈవో చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య ( 85 ) మృతికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం సంతాపం వ్యక్తం చేశారు. చలమయ్య భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలతో అంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే జూలకంటితో పాటు సంతాపం తెలిపిన వారిలో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, భాష్యం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేయండి : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మేజర్ న్యూస్ :** డయేరియా కేసులు ప్రబలుతున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్దనే పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంపై ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. తెనాలిలోని మార్కెట్ ప్రాంతంలో గురువారం ఆయన పర్యటించారు. మున్సిపల్ కార్యాలయం వెనుక అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. భవనం సెల్లార్ మురుగునీటితో నిండి ఉండడంతో పాటు పరిసరాలు వ్యర్థాలతో నిండి ఉండడాన్ని ఆయన గమనించారు. అ భవనంలో మందు సేవించడం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంధ్ర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీటవేస్తున్నదని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం పూర్తయ్యేలా మంత్రి మనోహర్ తో మాట్లాడతానని చెప్పారు. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీకాంత్ దృష్టికి ఆయన సమస్యను తీసుకువెళ్లారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు స్పందించిన ఇంచార్జ్ కమీషనర్ శ్రీకాంత్ ఐదారు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి వినతిపత్రాన్ని ఇంచార్జ్ కమిషనర్




శ్రీకాంత్ కు అందించారు. ఆయన వెంట టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖుద్దూస్, కౌన్సిలర్లు త్రిమూర్తి, అనిత, యుగంధర్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

# జే ఎల్ ఈ థియేటర్స్ వద్ద ఓ.జి వేడుకలు

## – జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం పెదపలకలూరు జే.ఎల్ ఈ సినిమా థియేటర్స్ వద్ద గురువారం ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఓ జి చిత్రం వేడుకలను జరిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు దిశనిర్దేశంతో నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు నాగినేని సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రిలీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 40 డివిజన్ పెదపలకలూరు జనసేన పార్టీ కార్యాలయం నుండి జే ఎల్ ఈ థియేటర్స్ వరకు డీజే సౌండ్ సిస్టంతో బైక్ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాలుస్తూ, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం మరియు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు, జనసేన రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమల్, ప్రతిభ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి కొరపాటి నాగేశ్వరరావు పాల్గొని చిత్రం ఘనవిజయం సాధించాలని అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తో పాటు కూటమి నేతలు చిత్రాన్ని



తిలకించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్, గుంటూరు నగర్ ఉపాధ్యక్షులు రేణుక రాజు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, తెలుగు దేశం పార్టీ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ మండలం ప్రెసిడెంట్ గంధం సురేష్, 40 డివిజన్ అధ్యక్షులు విన్నకోట మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు అడపాల శివ నాగేశ్వరరావు, కార్యదర్శులు కోటి శ్రీనివాస్, జమ్మిశెట్టి నాగరాజు, ముత్యం శ్రీనివాస్ , కటారి గిరి, షేక్ సిలార్ , పల్లె ప్రవీణ్, ఇర్ఫాన్ వెంకటేశ్వరరావు, గురునాథ్, రిషి, అభి, గోపి, నారాయణ, సత్యనారాయణ, సాయి, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి లక్ష్యాల సాధనే ముఖ్యం

## – పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం




**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** సామాజిక–ఆర్థిక సూచికలను ఉపయోగించి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఎంతవరకు సాధించాయో పంచాయితీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అంచనా వేస్తుందని డి ఎల్ డీ వో రాజగోపాల్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురు వారం పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ –1.0 పై మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. పంచాయత్ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని రాజగోపాల్ పిలుపునిచ్చారు. మండల స్థాయి అధికారులు అందరూ తమ లాగిన్ లోకి వచ్చిన డేటాను పరిశీలించి, ఫార్వర్డ్ చేయాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ టీ శ్రీనివాస రావు, ఇంచార్జి డిప్యూటీ ఎంపిడిఓ షేక్ అజీజుర్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రసాద్‌లు ట్రైనర్‌లు గా వ్యవహరించారు. జూనియర్ అసిస్టెంట్ విజయ సుందర్ దాస్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ప్రతి ఒక్క రైతు భాగస్వామ్యం కావాలి

## – పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** గురువారం స్థానిక బృందావనం ప్రకృతి వ్యవసాయ జిల్లా కార్యాలయంలో జరిగిన సమీక్షాసమావేశం లో ఆమె మాట్లాడుతూ 2025%–%26 సంవత్సరానికి జిల్లాలో 82,619.54 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేయాలని లక్ష్యాన్ని నిర్ధేశించామని చెప్పారు రైతులు రసాయనాలను విడిచి కషాయాలు వాడడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండి, ఉత్పత్తులు ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని వివరించారు వరి, ప్రత్తి, మొక్కజొన్న, ఉద్యానవన పంటలు, పండ్ల పంటలతో పాటు అంతర పంటలు వేసి, చుట్టూ జొన్న –సజ్జల పంటలు నాటితే పంటకు రక్షణతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు.

రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా, ఆవు మూత్రం – పేడ ఆధారంగా తయారైన సహజ కషాయాలను వాడితే పంట ఆరోగ్యకరంగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు ప్రతి రైతు తన పొలంలో ఏటీఎం మోడల్, ఏ–గ్రేడ్ మోడల్ సాగును అనుసరించాలని సూచించారు డ్రోన్ సాయంతో సహజ కషాయాలను మండలాల వారీగా పిచికారీ చేయడం ద్వారా సమయ–ఖర్చులు తగ్గి రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేసి, రైతులు స్వయంగా ఉత్పత్తులు విక్రయించి ఆదాయం పొందే అవకాశం కల్పిస్తామని చెప్పారు ప్రతి మహిళ ఇంటి పరిసర ప్రాంతంలో పెరటి తోటలు, సూర్య మండలం మోడల్ కూరగా




యలు, పండ్ల మొక్కలు నాటితే కుటుంబం ఆరోగ్యకర ఆహారం పొందుతుందని తెలిపారు వనరుల కేంద్రాల ప్రాధాన్యం అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజు మాట్లాడుతూ – ప్రతి గ్రామ సమైక్య సంఘ పరిధిలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం (బి ఆర్ సి ) ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 1,00,000 నగదు సహాయం అందజేస్తుందని చెప్పారు. అర్హులైన రైతులు ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి ని సంప్రదించి వనరుల కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏలు నందకుమార్, సైదయ్య, సౌజన్య, అప్పలరాజు, మేరీ తదితర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దిన్ దయాల్ జయంతి వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్ :** రెంటచింతల గ్రామంలో రెంటచింతల మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో పండిట్ దిన్ దయాల్ గారి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గం బిజెపి నాయకులు పోకూరి కాశీపతి గారు పాల్గొనడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు పోలిశెట్టి ప్రభావతి కోశాధికారి కొత్త రాజేశ్వరరావు బిజెపి నాయకులు పెనుగొండ కుమార్ కొత్త గోపాల్ రావు ఏచూరి సాంబశివరావు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్ మిషన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కమీషనర్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగముగా ది. 17-09-2025 నుండి ది. 02-10-2025 వరకు జరిగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమములో స్వచ్ఛోత్సవ్ ఇతివృత్తం క్రింద పూజ్య మహాత్మాగాంధీ వారసత్వాన్ని ముందుకు తీసుకొని వెళుతూ గురువారము, ది. 25. 09. 2025న పండిట్ దీన్ దయాళ్ జయంతి సంధర్భముగా నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలోని స్థానిక మల్లమ్మ సెంటర్ నుండి సత్తెనపల్లి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు "ఏక్ దిన్ ఏక్ ఘంట ఏ6 సాత్" శ్రమదాన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు కమీషనర్ యం జస్వంత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి శాసన సభ్యుల వారు మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతములను పరిశుభ్రముగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పెంచవలెనని తెలియజేశారు. కమీషనర్ మాట్లాడుతూ పట్టణములో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను, బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం, తగులబెట్టడం మరియు ఉమ్మి వేయడం పూర్తిగా నిషేదించడమైనది. వర్తక వాణిజ్య, వ్యాపార, వినియోగదారులు, తోపుడు బండ్లు మరియు టీ షాపులు, టిఫిన్ సెంటర్స్ వారు పట్టణ పరిశుభ్రత కొరకు సహకరించవలెనని, ప్రతి ఒక్కరూ 2 బుట్టల విధానాన్ని పాటించాలని, తడి, పొడి చెత్తలను వేరు చేసి కేవలం మునిసిపల్ వాహనములకు మాత్రమే అందించాలని, ఇప్పటికే పలు దఫాలుగా కరపత్రముల ద్వారా, మైకు అనౌన్స్మెంట్ ద్వారా, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వర్తక వాణిజ్య, వ్యాపార, వినియోగదారులకు తెలియపరచడమైనది. అందుకు భిన్నంగా వ్యవహరించిన వారిపై మునిసిపల్ చట్ట నియమ, నిభందనల మేరకు చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు. ఇంకనూ ఈ కార్యక్రమములో డి. ఇ. ఏ. ఇ, ఆర్. ఓ, శానిటరీ ఇన్స్పెక్టర్స్, పర్యావరణ కార్యదర్శులు, శానిటరీ మేస్త్రీలు, సి. యం. ఓ, మెప్మా సభ్యులు, సీనియర్ సిటిజన్స్, కూటమి నాయకులు, ఎన్జీఓ సభ్యులు, ఇతరత్రా ప్రజలు పాల్గొన్నారు.





జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# ఎస్ఎస్ఎన్ కళాశాలలో అత్యంత ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు








**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఆడిటోరియంలో 2025 2026 బ్యాచ్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రెషర్స్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్, సెక్రటరీ కరస్పాండెంట్ మరియు నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, జాయింట్ సెక్రటరీ. వూటుకూరి వెంకట అప్పారావు, కమిటీ సభ్యులు బత్తుల వెంకట మురళీధర రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కపలవాయి విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కళాశాలలో కొత్త ఆశయాలు, కొత్త కలలతో అడుగు పెట్టారనీ, మీ జీవితంలోని ఒక కొత్త అధ్యాయం మొదలైందనీ ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ జీవితం అనేది మరింత ఉల్లాసంగా, మార్గదర్శకంగా, భవిష్యత్కు బలమైన పునాదిగా ఉండాలనీ అన్నారు. నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ ఈ కళాశాలలో మీరు కేవలం విద్య మాత్రమే కాకుండా, కొత్త అనుభవాలను, జీవితపు విలువలను నేర్చుకుంటారనీ, ఈ డిగ్రీ చదువును కేవలం పరీక్షలకోసం మాత్రమే కాకుండా, మీ కెరీర్ ను మెరుగుపర్చుకునే దిశగా ఉపయోగించుకోవాలనీ, విజయం అనేది కృషితో, పట్టుదలతో, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో సాధించగలిగేది అని తెలియచేశారు. వూటుకూరి వెంకట అప్పారావు మాట్లాడుతూ ఈ ప్రెషర్స్ డే మీకు ప్రత్యేకమైన రోజునీ, కొత్త బంధాలు, కొత్త స్నేహితులు, కొత్త ఆశయాలతో మీ ప్రయాణం అద్భుతంగా సాగాలని, డిగ్రీ చదువు ఒక కొత్త ప్రయాణమనీ, ఈ ప్రయాణంలో మీరు మీ లక్ష్యాన్ని సాధించడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించాలనీ విద్యార్థులకు తెలియచేశారు. బత్తుల వెంకట మురళీధర రావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి దారి చూపించేది కేవలం వారి ప్రతిభ మాత్రమే అనే విషయాన్ని మీరు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలనీ, కాలేజీ గర్వపడేలా మంచి విద్యార్థులుగా ఎదగాలని తెలియచేశారు. వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి మాట్లాడుతూ మీ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి అవకాశాలు ఇక్కడ ఉన్నాయనీ, అన్ని కష్టాలను అధిగమించి, ఈ కాలేజీలో అత్యున్నత స్థాయికి చేరాలని, ఈ మూడు సంవత్సరాలు మిగిలిన విద్యార్థులకి ఒక మంచి మార్గదర్శకంగా ఉండాలనీ తెలియచేశారు. ప్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు కళాశాల కమిటీ వారు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యారినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందిరిని అలరించాయి. విద్యార్థుల కోలాహలం నడుమ కార్యక్రమం జయప్రదంగా నిర్వాహించబడింది. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి డా. పి శ్రీనివాసరావు, డా. పి ఎన్ వి డి. మహేష్, డా. యం. రమేష్, పి రామాంజనేయ రెడ్డి, డా. వై. మధుసూదనరావు, వి ఆనంద కుమార్ యన్. శ్రీహరి, యం అనిల్ కుమార్, పీ. సదా శివ సత్యనారాయణ, డా. ఏ సరళా దేవి, శ్రీలత, డా. ఐ సదాశివ రెడ్డి తమ తోడ్పాటు అందించారు.

# ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్

- బాబు ష్యూరిటీ... జాబు గ్యారెంటీ నినాదాన్ని నిజం చేస్తున్నాం
- అత్యంత పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం
- విద్యార్థులకు టీచర్లు నైతిక విలువలు బోధించాలి
- ఉపాధ్యాయులూ నిత్యం అప్డేట్ అవుతూ ఉండాలి
- మెగా డీఎస్సీ విజేతల సభలో సీఎం చంద్రబాబు
- మెగా డీఎస్సీని సమర్ధవంతంగా నిర్వహించిన మంత్రి లోకేష్ బృందానికి సీఎం అభినందనలు
- కొత్త టీచర్లకు నియామక పత్రాలు అందచేసిన ముఖ్యమంత్రి





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కాని వారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని... దాని కోసం ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారా లోకేష్ కు సీఎం చంద్రబాబు చెప్పారు. మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలను జారీ చేసే కార్యక్రమం గురువారం రాష్ట్ర సచివాలయం సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."సీఎంగా బాధ్య తలు చేపట్టాక తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టాను. అవినీతి లేకుండా పారదర్శ కంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం... టీచర్ల నియమించాం. 150 రోజుల్లో ఈ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టిన మంత్రి నారా లోకేష్ బృందాన్ని అభినందిస్తున్నాను. ఇక టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న ఉపాధ్యాయులను అభినందిస్తున్నాను. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బాబు ష్యూరిటీ... జాబు గ్యారెంటీ అని చెప్పాను... దాన్ని నిజం చేస్తున్నాం. రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నాం.. 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టాం.. 1,96,619 ఉద్యోగాలిచ్చాం. ఇక పైనా ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది." అని సీఎం చెప్పారు.

**చదువు చెప్పడంలో మహిళలే బెస్ట్ :**

"సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీ కోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికం లేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు



తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.

**విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు...**

"తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాట పై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆ రోజు చక్కగా చదువుకున్నవారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్-టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌళిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**విలువలతో కూడిన విద్యనందించాలి :**

"విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగ పడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సీఎం వివరించారు.

**టీచర్లతో ముఖాముఖి :**

గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సీఎం చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గమనించాలని... సమాజానికి మంచి పేరు తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ పాల్గొన్నారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక



























